మున్సిపల్ కమిషనర్ గా నల్లమయ్య

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : రాష్ట్రవ్యాప్తంగా 24 మంది మున్సిపల్ కమిషనర్లను బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది దీనిలో భాగంగా విజయనగరం నగరపాలక సంస్థ కమీషనర్ గా పి నల్లమయ్య నియమతలయ్యారు. ప్రస్తుతం ఈయన గ్రేటర్ విశాఖపట్నంలో మున్సిపల్ కార్పొరేషన్ సెక్రెటరీగా పనిచేస్తున్నారు. ఈయనను మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ గా నియమిస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్ షింఘాల్ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం ఇంతవరకు కమిషనర్ గా పనిచేసిన ఎం మల్లయ్య నాయుడును తదుపరి ఆదేశాల వచ్చే వరకు డైరెక్ట్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కు రిపోర్టు చేయాలని ఆదేశించారు. ...

మానాపురం వంతెన నిర్మాణం ఐదు నెలల్లో పూర్తికావాలి

కలెక్టర్ డా.బి.ఆర్. అంబేద్కర్

విశాలాంధ్ర-విజయనగరం: జిల్లాలో దత్తిరాజేరు మండలం మానాపురం రైల్వే గేటు వద్ద రాయ్‌పూర్ జాతీయ రహదారిపై నిర్మిస్తున్న పైవంతెన నిర్మాణం వచ్చే జనవరి నెలాఖరు నాటికి ఎట్టి పరిస్థితుల్లోనూ పూర్తికావాలని జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ ఆదేశించారు. ఈ వంతెన నిర్మాణం పనుల పురోగతిపై ఇకపై ప్రతి నెలా నిర్మాణ సంస్థతోను, జాతీయ రహదారుల సంస్థ ఇంజనీర్లతోను సమీక్ష నిర్వహిస్తామన్నారు. నిర్మాణ సంస్థ హామీ ఇచ్చిన విధంగా వచ్చే జనవరి నాటికి నిర్మాణం పనులు పూర్తికానట్లయితే సంస్థను బ్లాక్ లిస్టులో వుంచాలని ప్రభుత్వానికి లేఖ రాస్తామని స్పష్టంచేశారు. వంతెన నిర్మాణం నిర్ణీత గడువులోగా పూర్తిచేయకుండా సాకులు చెబితే సహించేది లేదని చెప్పారు. 2021లో పనులు ప్రారంభించి 2022 నాటికి పూర్తి కావలసి వున్న వంతెన పనులు నేటికీ పూర్తికాకపోవడం పట్ల నిర్మాణ సంస్థపై అసంతృప్తి వ్యక్తంచేశారు. మానాపురం రైల్వే గేటు సమస్యతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నప్పటికీ నిర్మాణ పనుల్లో పురోగతి కనిపించడం లేదన్నారు. ఈ మార్గంలో ప్రయాణించేవారు రైల్వేగేటుతో నరకయాతన అనుభవిస్తున్నారని పేర్కొన్నారు. కలెక్టర్ గురువారం తన ఛాంబరులో మానాపురం రైల్వే వంతెన నిర్మాణం పనులపై సమీక్షించారు. ఇప్పటివరకు 52శాతం మేరకు పనులు పూర్తయ్యాయని, మిగిలిన 48 శాతం పనులను వచ్చే ఐదు నెలల కాలంలో పూర్తిచేస్తామని దీని నిర్మాణం చేపట్టిన ఎవెక్సా కార్పొరేషన్ ప్రతినిధి అప్పారావు వివరించారు. సమావేశంలో కన్సల్టెంగ్ సంస్థ టీమ్ లీడర్ బాపన్నశెట్టి, జాతీయ రహదారుల సంస్థ ఇ.ఇ. ఇ.శ్రీనివాసరావు, రోడ్లు భవనాల శాఖ ఇ.ఇ. బాలకృష్ణ, డి.ఇ. కె.వి.నరసింహారావు, ఎ.ఇ. మురళీబాబు తదితరులు పాల్గొన్నారు.

మాదకద్రవ్యాల పట్ల విద్యార్థులు దూరంగా ఉండండి

సీఐ రామకృష్ణ, ఎస్సై సన్యాసినాయుడు

విశాలాంధ్ర-భోగాపురం: డెంకాడ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం భోగాపురం సిఐ రామకృష్ణ డెంకాడ ఎస్సై సన్యాసినాయుడు కలిసి కళాశాల విద్యార్థిని విద్యార్థులకు అవగాహన సదస్సును నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు మత్తు పదార్థాలకు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు అందరూ చదువుల్లో ముందుండి తల్లిదండ్రుల కు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాల ని కోరారు రోడ్డు ప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని హెల్మెట్ వాడకం తప్ప పాటించాలని మైనర్లు డ్రైవింగ్ చేయరాదని కోరారు అదేవిధంగా ఫోక్సో చట్టంపై న్యూ క్రిమినల్ లాస్ తదితర విషయాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

పీఏసిఎస్ సిబ్బంది సమస్యలపై

24న విజయవాడలో మహాధర్నా

ఏపీబిఇఎఫ్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు కామేశ్వరరావు

విశాలాంధ్ర-విజయనగరం : సహకార పరపతి సంఘాల సిబ్బంది సమస్యలపై ఈ నెల 24న విజయవాడ ధర్నా చౌక్ వద్ద మహాధర్నా చేపట్టనున్నామని ఏపి పిఎసిఎస్ ఎంప్లాయిస్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు పికామేశ్వరరావు తెలిపారు. విజయనగరం పట్టణంలోని అమర్‌భవన్ లో గురువారం జరిగిన అసోసియేషన్. అధ్యక్షుడు ఆర్ సత్యారావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిఎసిఎస్ సిబ్బంది సమస్యలపై వివిధ సందర్భాలలో అనేక రూపాలలో నిరసనలు తెలపడం జరిగిందన్నారు. ప్రాధమిక వ్యవసాయ సహకార సంఘాలలో జరు గుతున్న కంప్యూటరీకరణ వల్ల సిబ్బందికి ఎదురవుతున్న. సమస్యలపై గత రెండు రోజులు గానిరసన కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. విజయవాడలో చేపట్టే మహా ధర్నా సందర్భంలో సిబ్బందికి ఎదురవుతున్న ఇబ్బందులను కమీషనర్ దృష్టికి తీసుకువెళతామని పేర్కొన్నారు. పిఎసిఎస్‌లలో కంప్యూటరీ కరణకు తగిన సమయం కేటాయించడంతోపాటు, సిబ్బందికి తర్ఫీదు ఇచ్చేందుకు కంప్యూటరీకరణలో నైపుణ్యం వున్నవారిని ఏర్పాటుచేయాలని కోరారు. 23న సహాయ నిరాకరణ,24న మహాధర్నా కార్యక్రమాల నేపథ్యంలో 23,24 తేదీలలో సిబ్బంది అందుబాటులో వుండరని కామేశ్వరరావు తెలిపారు. అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బి రామునాయుడు మాట్లాడుతూ పిఎసిఎస్ సిబ్బందికి ఎదురవుతున్న ఇబ్బందులను పరిష్కరించాలని కోరుతూ రెండు. రోజులుగా నల్ల రిబ్బన్లు ధరించి నిరసన తెలియజేయడం జరిగిందని తెలిపారు.శుక్రవారం పెన్ డౌన్ కార్యక్రమం నిర్వహించి, సహాయ నిరాకరణ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. .తదుపరి కార్యాచరణ సంఘ నిర్ణయం మేరకు చేపడతామని చెప్పారు. ఈ సమావేశంలో కోశాధికారి ఎవి సత్యనారాయణ, పిఎసిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

2గంటల పాటు నిలిచిపోయిన గూడ్స్ రైలు

రైలుకింద నుండి ప్రజలు వెళ్తున్నా...పట్టించుకోని రైల్వే సిబ్బంది

విశాలాంధ్ర-శృంగవరపుకోట: ఎస్ కోట పట్టణ కేంద్రం నుండి పుణ్యగిరి వెళ్లు మార్గమధ్యలో ఉన్నటువంటి రైల్వే గేటు వద్ద గూడ్స్ రైలు రెండు గంటల పాటు నిలిచిపోయింది దీనికి సంబంధించిన అధికారులను ప్రశ్నించగా లోకో లో ఏర్పడ్డ సాంకేతిక కారణాలవల్ల లోకో ఆగిపోయినట్లు తెలియజేశారు. రైలు ఆగి ఉన్న సందర్భంలో ట్రాక్ దాటడానికి సామాన్యులు రైలు కింద నుండి వెళ్లడం జరిగింది. సాయంత్రం మూడున్నర సమయంలో ఈ విషయం నెలకొనడంతో స్కూలు పిల్లలు కళాశాల విద్యార్థిని విద్యార్థులు వ్యాపారస్తులు వృద్ధులు మహిళలు గూడ్స్ రైలు ఆగిపోవడంతో మరియు భారీగా కురుస్తున్న వర్షంతో పలు ఇబ్బందులకు గురయ్యారు ఈ మధ్యకాలంలో అనేక రాయలు యాక్సిడెంట్ ని మనం చూస్తూ ఉన్నాం. సాంకేతిక కారణంగా ట్రైను ఆగిపోవడం అదేవిధంగా వెనక నుండి మరొక ట్రైన్ వచ్చి దానిని ఢీకొనడం వంటి ఘటనలు జరుగుతున్నాయి ఈ నేపథ్యంలో రెండు గంటల తర్వాత సంబంధిత అధికారులు కృషి వల్ల ట్రైన్ నీ పునరుద్ధరించారు ఈ మార్గం చాలా రద్దీగా ఉంటుంది పుణ్యగిరి వెళ్ళుటకు ఉన్నటువంటి ప్రధాన రోడ్డు మార్గం కనుక ఈ యొక్క రైల్వే గేటు సమస్యను పరిష్కరించడానికి ఫ్లై ఓవర్ బ్రిడ్జి గాని రైల్వే అండర్ బ్రిడ్జి గాని వేసి ప్రజలకు సహాయపడే విధంగా చర్యలు తీసుకోవాలని పలుమార్లు రైల్వే శాఖ ఉన్నత అధికారులకు మరియు రాజకీయ నాయకులకు మొరపెట్టుకున్న సమస్య పరిష్కారం కావట్లేదన్నట్లు ప్రజలు వాపోతున్నారు రైల్వే గేట్ నుండి పుణ్యగిరి వరకు ఈ మధ్యకాలంలో ఏర్పాటు అయిన జగనన్న కాలనీ మరియు బర్మా కాలనీ పుణ్యగిరి , రేగ పుణ్య గిరి ప్రదేశాలకు వెళ్లేటువంటి జనజీవనానికి పలు ఇబ్బందులు తలెత్తుతున్నాయి దయచేసి సంబంధించిన అధికారులు పట్టించుకోని రైల్వే గేట్ సమస్యను పరిష్కరించవలసిందిగా ప్రజల కోరుకుంటున్నారు.

ఈ పంట నమోదు తప్పనిసరి

జిల్లా వ్యవసాయ అధికారి రామారావు

విశాలాంధ్ర-డెంకాడ: విజయనగరం జిల్లా వ్యవసాయ అధికారి వీ టి . రామారావు డెంకాడ మండలం డెంకాడ గ్రామం నందు ఈ పంట నమోదు కార్యక్రమం లో భాగంగా గురువారం పంట పొలాలు ను సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ ఈ పంట నమోదు ను రైతులు తప్పక నమోదు చేసుకోవాలి అని తెలియజేసారు,ఈపంట లో నమోదు చేసుకోని రైతులకు ప్రభుత్వం వారు అందించే ఎటువంటి పంట నష్ట పరిహారం కు గాని ప్రభుత్వం వారిచే పంట కొనుగోలు కు గాని అర్హులు గా పరిగణించడం జరగదు అని తెలియజేసి ఉన్నారు. కావున రైతులందరూ మీ యొక్క ఈపంట దరఖాస్తు, ఆధార్, 1%ఎ%, తీసుకొని మీ సమీపం లో గల రైతు సేవా కేంద్రం సిబ్బందికి అందించవలసిందింగా కోరడమైనది. కౌలు రైతుకు కూడా పంట నమోదు చేసుకొనుటకు అవకాశం ఉన్నందున కౌలు రైతులు తమ యొక్క కౌలు కార్డు తీసుకొని గ్రామ వ్యవసాయ సహాయకులు కు అందించాలని తెలియజేసి ఉన్నారు. ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయ అధికారిణి పూడి నిర్మల గ్రామ వ్యవసాయ సహాయకులు, గ్రామ పెద్దలు మరియు రైతులు పాల్గొన్నారు.

సిసిఆర్ లోనింగ్ పూర్తిస్థాయిలో చేయాలి : తహసిల్దార్ సురేష్

విశాలాంధ్ర-భోగాపురం : భోగాపురం మండలానికి సిసిఆర్ లోన్ లు కొరకు 2 కోట్ల, 24 లక్షలు టార్గెట్ ఇవ్వగా ఇప్పటికీ 70 లక్షల లోనింగు పూర్తిచేయడం జరిగింది. దీనివల్ల జిల్లాలో భోగాపురం మండలం జిల్లాలోనే నెంబర్ 1గా నిలిచిందని తహసిల్దార్ ఎం. సురేష్ అన్నారు. ఇదేవిధంగా శత శాతం పూర్తి చేయడానికి సిబ్బంది అంతా కృషి చేయాలని అన్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రీ సర్వే గ్రామాలలో జాయింట్ సిపిఎం లను విడగొట్టి రైతుకి కౌలు కార్డులను ఇచ్చే విధంగా పనిచేయాలని సూచించారు. అదేవిధంగా జూన్ నెల నుండి మొత్తం 386 కౌలు రైతులకు కార్డులను ఇవ్వడం జరిగింది. వీటిలో 75 జాయింట్ సిపిఎంలు ఉన్నవి. ఈ- సర్వే అయిన గ్రామాలలో జాయింట్ సిపిఎంలను గుర్తించి అవి జాయింట్ కలెక్టర్ ఆదేశాల మేరకు స్థానిక వి.ఆర్.ఓ లకు తక్షణమే అందించాలని సూచించారు. అదేవిధంగా జిల్లా కలెక్టర్ గారి ఆదేశాల మేరకు వీఆర్ఓ లు, విఏఏలు కలిసి మండలంలో బీడు భూములను. వ్యవసాయానికి పనికొచ్చినా ఖాళీగా ఉన్న భూములను గుర్తించాలని అన్నారు. ఆ యొక్క వివరాలను తక్షణమే అందించాలని సూచించారు. వ్యవసాయం చేయని భూములు అలాగే గత ఐదు సంవత్సరాల నుండి సాగు చేయని భూములను వెంటనే గుర్తించాలని తెలిపారు. అనంతరం వ్యవసాయ శాఖ అధికారి హరికృష్ణ మాట్లాడుతూ మండలంలో సుమారు 5వేల ఎకరాలకు గాను ఇప్పటి వరకు 1000 ఎకరాలకు ఈ- పంట నమోదు చేయడం జరిగిందని అన్నారు. మిగిలిన మొత్తాన్ని ఖరీఫ్ సీజన్ అయ్యేలోపు పూర్తి చేయవలసిందిగా సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమంలో ఉద్యాన శాఖ అధికారిని జోత్న్న మరియు సిబ్బంది పాల్గొన్నారు.

పురుగు మందు తాగి మహిళ మృతి

విశాలాంధ్ర-బొబ్బిలి: మండలం విజయపురి గ్రామానికి చెందిన లావుడి జర్నీ గౌరమ్మ (45) సంవత్సరాలు ఈనెల 17న తన భర్తతో కలిసి మద్యం తాగి, అది చాలకపోవడంతో ఇంకా కావాలని గొడవ చేయగా భర్త మందలించాడు. అనంతరం భర్త నిద్రిస్తుండగా రాత్రి 11 గంటల సమయంలో పొలంలో మిరప తోటకు వాడే క్రిమిసంహారక పెస్టిసైడ్ మందు తాగడం తో గమనించిన భర్త చుట్టుపక్కల వారి సహాయంతో బొబ్బిలి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా వైద్యులు ప్రథమ చికిత్స అందించి పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం విజయనగరం జిల్లా ఆస్పత్రికి తరలించారు. వైద్య చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందడంతో మృతిరాలి భర్త ఇచ్చిన ఫిర్యాదు మేరకు పట్టణ సీఐ సతీష్ కుమార్ ఆదేశాల మేరకు ఎస్సై టి శ్రీహరి కేసు నమోదు చేసి, శవ పంచనామా నిర్వహించి, పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు.

ధవళకనకవేదికపై కళా ప్రదర్శనలు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : ప్రపంచ జానపద కళలు దినోత్సవం సందర్భంగా పట్టణంలో ని ఆర్యసోమయాజుల కాశీపతిరావు స్మారక భవనంలో ధవళ కనకవేదికపై రంగస్థల సకల వృత్తి కళాకారుల సంక్షేమసంఘం ఆధ్వర్యంలో కళా ప్రదర్శనలు జరిగాయి. ఈకార్యమాలను ఆలిండియా కళారంగం వ్యవస్థాపక అధ్యక్షుడు మాదుగుల సుధీర్ జ్యోతి వెలిగించి ప్రారంభించారు. కార్యదర్శి పడాలి కొండబాబు, సమన్వయకర్త, రంగస్థల నటి లింగం శారద,ఆర్గనైజర్ ఆర్.సుధాకర్ పాల్గొన్నారు. వ్యవస్థాపక అధ్యక్షుడు సుధీర్ మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల్లో పద్యనాటకం, జానపదాలు ఎన్నో ఉన్నాయి అని, పద్యం తెలుగువారి సొత్తు అన్నారు. ప్రపంచంలో అన్నిదేశాలలో జానపదకళలు ఉన్నాయని, కళలద్వారా వృత్తి కళాకారులు తమపైదర్శనలతో ఆదరిస్తున్నారని తెలిపారు.అనంతరం జానపద, శాస్త్రీయ నృత్యాలు, జముకుల పాటలు, దశావతారాలు, మేజిక్ షో,సినీఅనుకరణలు, పౌరాణిక పద్యపఠనాలుజరిగాయి.

పలు సమస్యలు పరిష్కారానికి చర్యలు

మున్సిపల్ కమిషనర్ లాలం రామలక్ష్మి

విశాలాంధ్ర-బొబ్బిలి: జిల్లా కలెక్టర్ అంబేద్కర్ ఎంతో ప్రతిష్టాత్మకం గా చేపట్టిన వార్డు సందర్శన కార్యక్రమం బొబ్బిలిపురపాలక సంఘం పరిధిలోగల 3వ వార్డు ఆకుల రెల్లి వీధి, సంఘవీధి మరియు చాకలి వీధి ఏరియాలలో మున్సిపల్ కమిషనర్ ఎల్.రామలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించారు. రెవెన్యూ, టౌన్ ప్లానింగ్, ఇంజనీరింగ్ శాఖలకు సంబంధించిన అధికారులు ఇంటింటికి వెళ్లి ప్రజల నుండి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడి కేంద్రాన్ని పరిశీలించి పౌష్టికాహారం ఏ విధంగా అందిస్తున్నది అడిగి తెలుసుకున్నారు. సంఘవీధిలో ఎల్.ఈ.డి. లైట్లు వేయించాల సిందిగా కోరగా వెంటనే ఏర్పాటు చేయడం జరిగింది. కాలువలపై పలకులు ఏర్పాటు చేయాలని, చాకలి వీధి నందు వాటర్ సప్లై డిస్ట్రిబ్యూషన్ లైను లేనందున కుళాయిలు వచ్చునపుడు నీరు సరిగా రావడంలేదని, డిస్ట్రిబ్యూషన్ లైను వేయించినచో వ్యక్తిగత కుళాయిలు కొరకు దరఖాస్తులు చేసుకుంటామని తెలియజేసారు. బందారు వీధి, చాకలి వీధి జంక్షన్ చివర నీరు నిలిచిపోతున్నదని దానిని క్లియర్ చేయించి శాశ్వత పరిష్కారం చూడాలని కోరుతూ ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులను అర్హతలను బట్టి పరిష్కరిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ వార్డు ఇన్చార్జి మరియు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయ క్షేత్రాలు పరిశీలన

విశాలాంధ్ర-శృంగవరపుకోట: శృంగవరపుకోట మండలం ఎస్‌జి పేట యూనిట్ వినాయక పల్లి గ్రామంలో రీజనల్ కోఆర్డినేటర్ ప్రకాష్ స్టేట్ ఆఫీసర్ ఆధ్వర్యంలో డేటా ప్యూరిఫికేషన్ గురించి ప్రకృతి వ్యవసాయం చేస్తున్న క్షేత్రాలు పరిశీలన రైతులతో మాట్లా డటం జరిగింది. రైతులు ఆచరిస్తున్న పద్ధతులు నవధాన్యాలు సాగువరిలో లైన్ షోయింగ్ కాలిబాటలు ద్రవ జీవామృతం పిచికారి కషాయాలు ద్రావణాలు పిచికారి రైతులకు తెలియజేశారు. వరిలో అజోల్ల వేయడం వలన మొక్కకు కావలసిన నత్రజని అందిస్తుందని పశువులకి దానగా వేయటం వలన పశువులు ఆరోగ్యంగా ఉండటంతో పాటు పాల నిష్పత్తి వెన్న శాతం పెరుగుతుందన్నారు. వరి గట్లపై పండ్ల జాతి కూరగాయలు మొక్కలు వేయడం వలన రైతులకి రైతులకు అదనంగా ఆదాయం వస్తుందన్నారు. కార్యక్రమంలో వీవీఏ రవి మాస్టర్ ట్రైనర్ కోటిబాబు.కృష్ణ, చరణ్ రామలక్ష్మి రైతులు హాజరయ్యారు.

వార్డు సమస్యలపై కమిషనర్ కు వినతి

17వార్డులో పర్యటించిన కమిషనర్

విశాలాంధ్ర-రాజాం: రాజాం మున్సిపాలిటీ పరిధి 17వ వార్డ్ పరిధి లో టీచర్స్ కోలనీ, అమ్మవారికోలనీ, ఆదర్శ నగర్ లో మున్సిపల్ కమిషనర్ జె.రామప్పలనాయుడు పర్యటించారు ఈ సందర్భంగా వార్డు నాయకులు కాలనీలలో పలు సమస్యలపై కమిషనర్ కు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో పెంకి గౌరీశ్వరరావు, మరిపి జగన్మోహన్రావు, గంధి గోపి, పెంకి చైతన్య కుమార్, మానం వెంకటేష్, ఏఈ. భాగ్యలక్ష్మి సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

భూకబ్జా చేస్తే చర్యలుండవా...?

అట్టాడలో భారీ లేఅవుట్‌లో భారీస్థాయిలో ప్రభుత్వభూమి ఆక్రమణ

ఆక్రమణలు నిర్ధారించిన రెవెన్యూ అధికారులు

అయినా నేటికీ చర్యలు శూన్యం

కూటమి సర్కార్ హయాంలోనైనా చర్యలు ఉండేనా..!

ఆక్రమణకు గురైన స్థలంలో హెచ్చరిక బోర్డులు పాతిన అధికారులు

విశాలాంధ్ర-జామి: అక్రమార్కులు మనవారైతే చాలు విచారణ అంతా వారికి అనుగుణంగా జరిగి, చర్యలు అనేవి కనిపించకుండా విషయం కాస్తా సద్దుమణిగిపోతుంది. అందుకు ఉదాహరణగా జామి మండలంలోని అట్టాడ రెవెన్యూలో జరిగిన ఆక్రమణల పర్వాన్నే చెప్పుకోవచ్చు. పచ్చని పొలాలను కొనుగోలు చేసి లేఅవుట్ చేసిన రియల్ వ్యాపారులు తమకున్న అండదండలతో ప్రభుత్వభూమిని డిపట్టాలను సైతం లేఅవుట్‌లో కలిపేసారు. స్థానికంగా కొందరిని మచ్చికచేసుకుని భారీ లేఅవుట్‌వేసి అమ్మకాలు సైతం చేసేసారు. అయితే అయ్యా.. మాగ్రామంలోని ప్రభుత్వ భూమిని రియల్ ఎస్టేట్ వ్యాపారులు లేఅవుట్లఓ కలిపేసారని సాక్షాత్తు ఈ గ్రామ సర్పంచ్ మండల తహశీల్దార్‌నుంచి నేరుగా జిల్లా కలెక్టర్ వరకు ఫిర్యాదు చేసినా పట్టించుకునే వారే కరువయ్యారు. ఇక వివరాల్లోకి వెళితే.. అట్టాడ రెవెన్యూలో భీమునిపట్నం హౌసింగ్ సొసైటీ పేరుతో ఓ సంస్థ దాదాపు 30 ఎకరాల వరకు వ్యవసాయ భూమిని కొనుగోలు చేసింది. పెద్ద లేఅవుట్‌ను వేసి స్థలాలను కూడా అమ్మకాలుకు పెట్టింది. అయితే లేఅవుట్ చుట్టూ భారీ గోడను ప్రహరీగా నిర్మించారు. అంతా భాగానే ఉంది. కానీ లేఅవుట్‌లో దాదాపు 5 ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించేసారని గ్రామపెద్దలు ఆరోపించారు. దీనిపై గ్రీవెన్స్‌లలో సైతం ఫిర్యాదులు చేసారు. దీనిపై విశాలాంధ్ర కథనాలతో స్పందించిన అధికారులు చివరికు ఈఏడాది ఫిబ్రవరి నెలలో అదే ప్రాంతంలోని సర్వే నెం.77, 79లలో సర్వే చేసి 1.64 ఎకరాలు ఆక్రమణకు గురైనట్లుగా గుర్తించారు. ఆయా ప్రాంతాలలో బోర్డులు పెట్టి అక్కడితో చేతుల దులుపు కున్నారు. అసలు ఆక్రమణ కు గురైన స్థలమెంత.. అనేది రెవెన్యూ చెప్పడం లేదు. రియల్ వ్యాపారులు పలుకుబడి కలవారు కావడంతో అన్ని శాఖల అధికారులు వారికి అండగా ఉన్నారనే ఆరోపణ లు ప్రజల నుంచి వినిపిస్తున్నాయి.

పంచాయతీకి కేటాయించిన స్థలమేదీ..?

ఎక్కడైనా లేఅవుట్ వేస్తే ఆయా పంచాయతీకి కొంత స్థలాన్ని ప్రజా అవసరాలకు వినియోగించే నిమిత్తం రిజిస్ట్రేషన్ చేసి ఇస్తారు. అదే రీతిలో అట్టాడ లేఅవుట్‌లో కూడా రిజిస్ట్రేషన్ చేసి కాగితాలు చూపించారు. కానీ పంచాయతీకి ఇచ్చిన స్థలాన్ని పంచాయతీకి అందజేయడం లేదు. రిజిస్ట్రేషన్ చేసిన స్థలం ఒక చోట కాకుండా లేఅవుట్‌లో పలు చోట్ల ముక్కలుగా ఇచ్చినట్లుగా తెలుస్తోంది. ప్రస్తుతం ఆయా స్థలాలులో భారీ వృక్షాలు ఉన్నాయి. వీటి ఫలాలు కూడా లేఅవుట్ దారులే తీసుకుంటున్నారు. ప్రస్తుతం గ్రామ సభలలో రెవెన్యూ సమస్యలపై చర్చించాలని ప్రభుత్వం ఆదేశించడంతో ఈఆక్రమణపై రెవెన్యూ అధికారులు చర్చిస్తారో లే గతంలో మాదిరిగా తూతూ మంత్రం పఠిస్తారో చూడాలి మరి.

ఆర్‌జే కర్ ఘటనలో బాధ్యులను కఠినంగా శిక్షించాలి

సంతకవిటి మండల గ్రామ వార్డు సచివాలయ ప్రభుత్వ ఉద్యోగుల నిరసన

విశాలాంధ్ర-సంతకవిటి: కోల్‌కతా లోని ఆర్ జి కర్ మెడికల్ కళాశాల ట్రైనీ వైద్యురాలి పై జరిగిన అత్యాచారం,ఆపై హత్య ఘటనకు నిరసనగా సంతకవిటి మండల గ్రామ వార్డు సచివాలయ ప్రభుత్వ ఉద్యోగులు. ప్లకార్డులు,నల్ల బ్యాడ్జీలతో భారీ ర్యాలీ నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. గవర్నమెంట్ జూనియర్ కళాశాల నుంచి ప్రధాన కూడలి వరకు ర్యాలీ చేపట్టారు.ఈ సందర్భంగా డెమోక్రటిక్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ గ్రామ వార్డు సచివాలయ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గురుగుబెల్లి కిరణ్ కుమార్ మాట్లాడుతూ ఈ ఘటన యావత్తు భారత్ దేశాన్నే కాక సభ్యసమాజాన్ని కలిచి వేసిందన్నారు . ఇది రాక్షస చర్య అని సమాజం తలదించుకొనేలా ఒక అబలను అత్యాచారం చేసి హత్య చేయడం సరి కాదని,ఈ చర్య ఆ కళాశాలకు ఆ స్థానిక ప్రభుత్యానికి అప్రతిష్ట అని అన్నారు. కనుక ఈ చర్యకు పాల్పడిన వారు ఎంతటి వారైనా బహిరంగ విచారణ జరిపి శిక్షించాలని అప్పుడే సమాజంలో ఎవరైనా ఇటువంటి ఘాతకానికి పాల్పడాలన్నా భయం పుడుతుందన్నారు.ఈ సంఘటనను నిరసిస్తూ, ఆ సోదరి ఆత్మకు శాంతిచేకూరాలని సచివాలయ ఉద్యోగులు,నీరసన కార్యక్రమం చేశామన్నారు. దేశంలో నిర్భయ, దిశా చట్టాలు ఉన్నప్పటికీ మహిళలపై జరుగుతున్న లైంగిక వేధింపులు, హత్యలు జరుగుతూనే ఉన్నాయని, నివారించడానికి దేశంలో మరింత బలమైన చట్టాలు తీసుకు రావాల్సిన అవసరం ఉందని, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉండాలి అంటే సమాజంలోని ప్రతి ఒక్కరూ తమగళం విప్పాలని సమా జానికి పిలుపునిచ్చారు. అనంతరం అఘాయిత్యానికి గురైన విద్యార్థిని ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమిషాలు మౌనం పాటించారు.ఈ కార్యక్రమంలో సాయిలక్ష్మి, శుభాని, మోహన్, దుర్గాప్రసాద్, వెంకటరమణ, స్వప్న,చంద్రశేఖర్, ఉపేంద్ర, వాసు, సూర్య,శివ, చిన్నికృష్ణ, సంతోషి,శివ, లక్ష్మణ్, హరీష్,శ్రావణి, రూపావతి, భారతి తదితరులు పాల్గొన్నారు. ..

ఎమ్మెల్యే బేబీ నాయన చే పలువురు కి సన్మానం

విశాలాంధ్ర-బొబ్బిలి : పద్మవిభూషణ్ డాక్టర్ మెగాస్టార్ చిరంజీవి 68వ జన్మదిన వేడుకలు సందర్భంగాజిల్లా చిరంజీవి యువత ప్రధాన కార్యదర్శి లంక రమేష్ ఆధ్వర్యంలో లక్ష్మీ టాకీస్ లో కేక్ కటింగ్ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బేబీ నాయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా బొబ్బిలిలో స్వచ్ఛంద సంస్థల ద్వారా సేవా కార్యక్రమాలు చేస్తున్న నేను సైతం, గ్రీన్ బెల్ట్ సొసైటీ, ఏవి ఆర్ ఫౌండేషన్ ,సీనియర్ జర్నలిస్ట్ కందుల వాసు ,మెగా సీనియర్ అభిమాని చెలికాని కేశవ, స్వచ్ఛంద సేవకుడు గొర్లి శంకర్రావు లను ఎమ్మెల్యే బేబీ నాయన చేతుల మీదగా మెగా అభిమానులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రిటైర్డ్ ఎన్జీఓ అధ్యక్షులు రౌతు రామ్మూర్తి నాయుడు, పట్టణ టీడీపీ ఫ్లోర్ లీడర్ గెంబలి శ్రీనివాసరావు, జనసేన రాష్ట్ర ప్రచార కమిటీ కార్యనిర్వహణ కార్యదర్శి బాబు పాలూరు, మండలం టీడీపీ అధ్యక్షులు వాసిరెడ్డి సత్యనారాయణ, మెగాఫ్యామిలీ సీనియర్ అభిమానులు, జనసేన నాయకులు పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ప్రతిపాదనలు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు-2024కు ఈనెల 28 లోగా ప్రతిపాదనలు పంపించాలని జిల్లా విద్యాశాఖాధికారి ఎన్.ప్రేమ్‌కుమార్ తెలిపారు. జిల్లాలోని ప్రాధమిక, ప్రాధమికోన్నత, ఉన్నత పాఠశాలలు, ప్రభుత్వ డైట్ ఇతర యాజమాన్యాల క్రింద (ప్రయివేటు యాజమాన్యాలు మినహా) పనిచేస్తున్న10 సంవత్సరాల సర్వీసు పూర్తి చేసిన ఉపాధ్యాయులంతా ఈ అవార్డుకు అర్హులని పేర్కొన్నారు. జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఈ నెల 22 నుంచి 28 లోగా ప్రతిపాదనలు పంపించాలని సూచించారు

ఎర్రజెండా ముద్దుబిడ్డ కా॥ బుగత సూరిబాబు పోరాట స్ఫూర్తితో మరిన్ని ప్రజా పోరాటాలు

ఎర్రసూర్యుడు బుగత 4వ వర్ధంతి సభలో వక్తలు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: ఎర్రజెండా ముద్దుబిడ్డ, అమరజీవి కామ్రేడ్ బుగత సూరిబాబు 4వ వర్ధంతి కార్యక్రమాలు గురువారం డిఎన్ఆర్ అమర్‌భవన్, పి. డబ్ల్యూ మార్కెట్ లలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బుగత అశోక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముందుగా కామ్రేడ్ బుగత సూరిబాబు చిత్రపటానికి నాయకులు, కార్మికులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి. కామేశ్వరరావు మాట్లాడుతూ 48 సంవత్సరాలపాటు కార్మికుల కష్టనష్టాల్లో అండగా నిలబడి ఎన్నో సమరశీల పోరాటాలు చేసి హక్కులు సాధించారు, అన్ని వర్గాల కార్మికుల శ్రమకి తగిన వేతనాల పెంపుదల కోసం కూలీ రేట్ల కోసం యాజమాన్యాలపై ధీరోదాత్తంగా ఎదురొడ్డి పోరాడి సాధించిన కార్మికోద్యమ పోరాటయోధుడు కామ్రేడ్ బుగత సూరిబాబు అని కొనియాడారు. ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శిగా పి.డబ్ల్యు మార్కెట్ లో లోడింగ్ అన్లోడింగ్ చేస్తున్న కార్మికుల సమస్యల పై, ఒంటెద్దు బళ్ళు కార్మికుల సమస్యల పై, కాల్ గ్యాస్ డెలివరీ బాయ్ ల కార్మికుల సమస్యల పై పట్టణంలో ఒకే రోజు ఒకే సమయంలో 6చోట్ల యడ్ల బళ్ళతో రాస్తారోకో చేసిన పోరాటంలో పోలీ సుల చేతుల్లో లాఠీ దెబ్బలు తిని జైలు జీవితాన్ని అనుభవించారన్నారు. యాజ మాన్యం, పోలీసులు ఏకమై అప్పట్లో ఎన్ని కేసులు పెట్టిన భయపడని ఎర్రసూర్యుడు అని కొనియాడారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యునిగా, విజయనగరం నియోజకవర్గ కార్యదర్శిగా విజయనగరం పట్టణంలో బుచ్చెన్న కోనేరు (మార్క్సనగర్), శాంతినగర్, ఫూల్ భాగ్ కోలని, డబుల్ కోలని, సి.ఆర్ నగర్ కోలనీ, పాల్ నగర్ లలో వందల ఎకరాల ప్రభుత్వ ఖాళీ స్థలాలను సిపిఐ నేతృత్వంలో ఆక్రమించి వందల మంది పేదలకు ఇళ్ళ స్థలాలను పోరాటాలు చేసి ఇప్పించిన పేదల నాయకుడు బుగత సూరిబాబు అని తెలిపారు. విజయనగరం జిల్లా పార్టీ కార్యాలయం అమర్ భవన్ నిర్మాణం కోసం రాత్రింబవళు శ్రమించారని గుర్తుచేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడిగా గ్రామాల్లో తిరిగి విప్లవ గీతాలు పాడుతూ ప్రజలని చైతన్య పరిచేవారని తెలిపారు. ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా, రాష్ట్ర ఉపాధ్యక్షుడు గా బాధ్యతల్లో ఎందరో యువకుల్ని చైతన్య చేసి యువజన సమస్యలపై పోరాటాలు చేశారన్నారు. పట్టణంలో విశాలాంధ్ర దినపత్రికను సైకిల్ మీద ఇంటింటికి చేరవేసేవారని తెలిపారు. ఆయన ఆనారోగ్యంతో బాధపడుతున్నా లెక్కచేయక చివరివరకు కార్మిక సంక్షేమం కోసం అహర్నిశలు శ్రమించారన్నారు. ఆయన 48 సంవత్సరాలు కార్మిక నాయకుడిగా నిస్వార్థంగా పనిచేస్తూ సొంత ఇల్లు కానీ, ఎలాంటి ఆస్తిపాస్తులు కానీ సంపాదించుకోకపోయిన అంతకుమించిన ఆస్తి కార్మికుల గుండెల్లో ఓ సుస్థిరమైన స్థానాన్ని సంపాదించుకున్నారన్నారు. అంతే కాక ఆయన పెద్దకుమారుడు బుగత అశోక్ నీ పార్టీకి అందించి త్యాగంచేశారని తెలి పారు. కామ్రేడ్ సూరిబాబు కుటుంబం కమ్యునిస్టు పార్టీకి అంకితం అయ్యారని వారి కుటుంబం గొప్ప త్యాగాల కుటుంబం అని కొనియాడారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్.రంగరాజు, జిల్లా సమితి సభ్యులు పొందూరు అప్పలరాజు, నియోజవర్గ సభ్యులు అప్పరుబోతు జగన్నాధం, పొందూరు రాంబాబు, బూర వాసు, కెల్ల సూర్యనారాయణ, పతివాడ శ్రీను, నంద గణేష్ మరియు ఐరన్, అపరాల, టింబర్, హార్డ్ వేర్ మేస్త్రీలు, కార్మికులు హాజరయ్యారు.

ముఖ్యమంత్రిని మర్యాద పూర్వకంగా కలిసిన కర్రోతు బ్రదర్స్

విశాలాంధ్ర-భోగాపురం :ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ను నెల్లిమర్ల నియోజకవర్గం తెదేపా ఇంచార్జ్ కర్రోతు బంగార్రాజు, మండల పార్టీ అధ్యక్షులు కర్రోతు సత్యనారాయణ కార్యాలయంలో మర్యాద పూర్వంగా కలిశారు. నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు నిధులను కేటాయించాలని వీరిద్దరూ కోరారు. నామినేటెడ్ పదవులు భర్తీచేస్తున్నందున తనకు అవకాశం ఇవ్వాలని కర్రోతు సత్యనారా యణ చంద్రబాబుకు వివరించినట్లు తెలిసింది. కాంగ్రెస్ కి కంచుకోట అయినటువంటి భోగాపురం మండలంలో పార్టీని నిలబెట్టుకుంటూ వచ్చానని వివరించినట్లు సమాచారం. కార్యకర్తలకు అండగా ఉంటూ పార్టీ కోసం చేసిన సేవలను బయోడేటా రూపంలో అయనకు వివరించారు. పార్లమెంటు తెలుగు యువత కార్యనిర్వాహక కార్యదర్శి కర్రోతు రాజు పాల్గొన్నారు.

కౌలురైతుల పత్రాల లక్ష్యంకు రెవెన్యూ సహకారం

వీఆర్వో, విఆర్ఎలకు అవగాహనా సదస్సులో తహశీల్దార్

విశాలాంధ్ర-జామి: మండలంలో వ్యవసాయశాఖ ఆద్వర్యంలో కొన సాగుతున్న కౌలురైతుల పత్రాలు తయారీ, లక్ష్యంతోపాట ఈపంట నమోదులో రెవెవన్యూ సహకారం అందించడం జరుగుతుందని మండల తహశీల్దార్ ఐ.కృష్ణలత తెలిపారు. గురువారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో వివిద అంశాలపై అవగాహనా సదస్సు నిర్వహించారు. తహశీల్దార్ కృష్ణలత అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో ముందుగా వ్యవసాయా ధికారి పి. కిరణ్‌కుమార్ కైలు రైతుల పత్రాలపైనా, ఇటీవల రీసర్వే అయిన గ్రామాలకు నూతనంగా ఖాతానెంబర్లుకు బదులుగా కేటాయించిన ఎల్‌పిఎం(ల్యాండ్ పార్సిల్ మేప్) నెంబర్లపైనా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ వ్యవసాయ శాఖ నిర్వహించే విదులకు పూర్తి స్థాయిలో విఆర్‌వోలు, విఎఎలు సహకారం అందించాలన్నారు. అలాగే సెప్టెంబర్ 15నాటికి ఈపంట నమోదు చివరి తేదీగా ప్రభుత్వం ప్రకటించిన నేపధ్యంలో అందరూ లక్ష్యసాధన లో పాలుపంచుకోవాలన్నారు. ఈసదస్సులో అన్ని గ్రామాల విఆర్‌వోలు, విఓఎలు, వ్యవసాయ శాఖకు చెందిన విఎఎలు పాల్గొన్నారు.

మేకల పెంట బహుళ ప్రయోజనకారి

విశాలాంధ్ర-మెరకముడిదాం: మండలం గరుగుబిల్లి గ్రామ ప్రకృతి వ్యవసాయ విత్తనం నుండి విత్తనం వరకు ప్రకృతి వ్యవసాయ విధానంలో దేశీ మైసూరు మల్లిక అనే రకాన్ని తన ఆవాల సన్యాసప్పల నాయుడు మాజీ ఎంపిటిసి సభ్యులు మూడెకరాల క్షేత్రంలో 100% ప్రకృతి వ్యవసాయ విధానాల ద్వారా పండిస్తున్నారు. ప్రకృతి వ్యవసాయ రైతు 30 కేజీలు మేకల పెంటను ఒకరోజు ఊరబెట్టిన దాన్నిం కలుపత్ర ద్రావణంను కలిపి, ద్రవజీవామృతం, నీమాస్త్రము, బ్రహ్మాస్త్రం, అగ్నాస్త్రంనకు ప్రత్యామ్నాయంగా వినియోగించడం వల్ల పంట పెరుగుదలకు ఉపయోగపడే ఎరువుగాను, చీడ పీడల నివారణిగాను మరియు తెగుళ నివారిణి గాను ఉపయోగపడుతుంది . కావున ఈరోజు పిచికారి చేయించడం జరిగింది. దీని గురించి స్థానిక యూనిట్ ఇన్చార్జ్ బూరాడ శ్రీనివాసరావు వివరాలను తెలియజేసి చేయించి పిచికారి చేయించారు. ప్రకృతి వ్యవసాయ పంటల సేద్యం కొరకు ఈ మొబైల్ నెంబరుకు(9492940172) సంప్రదించవచ్చని తెలియజేశారు.

26న శ్రీకృష్ణ జన్మాష్టమి పోటీలు

విశాలాంధ్ర-చీపురుపల్లి : శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా ఈనెల 26వ తేదీన చీపురుపల్లిలో బ్రహ్మకుమారీస్ సేవా కేంద్రంలో చిన్నారులకు బెస్ట్ కృష్ణ మరియు బెస్ట్ రాధ వేషధారణ, హావభావాల వ్యక్తీకరణ పోటీలను నిర్వహించినట్లు సేవాకేంద్ర ఇంచార్జ్ బీకే శాంతి అక్కయ్య గురువారం తెలిపారు. 0 నుంచి 5 సంవత్సరాలులో పిల్లలకు జూనియర్స్ గాను, 6 నుంచి 10 ఏళ్ల లోపు బాల, బాలికలకు సీనియర్స్ విభాగంలోను పోటీలు నిర్వహిస్తామన్నారు. రాధ మరియు కృష్ణుడు విభాగాల్లో జూనియర్, సీనియర్స్ కు వేరువేరుగా పోటీలు నిర్వహిస్తామన్నారు. మొదటి రెండు స్థానాలు సాధించిన వారికి బహుమతులు అందజేస్తామని తెలిపారు. సీనియర్స్ విభాగంలో రాధ మరియు కృష్ణుడు వేషధారణలో పోటీల్లో పాల్గొనేవారు ఆసక్తి ఉంటే 2 నుంచి 3 నిమిషాలు కృష్ణుడికి సంబంధించి కథ చెప్పడం గాని పాట పాడడం గాని భగవద్గీత శ్లోకం చెప్పి భావం చెప్పొచ్చు అన్నారు. పోటీలు ఈనెల 26న సాయంత్రం 5:30 గంటలకు ప్రారంభమవుతాయన్నారు. ఆశక్తిగల వారు పేర్లను కింది ఫోన్ నెంబర్లకు సంప్రదించి ఈనెల 25వ తేదీ సాయంత్రంలోగా నమోదు చేసుకోవాలని సూచించారు. 9000108721, 8309974599, 9381722360.

జిఎస్ఆర్ ఇంటర్నేషనల్ లో కేక్ కటింగ్

విశాలాంధ్ర-విజయనగరం రూరల్ : అఖిల భారత చిరంజీవి యువత వ్యవస్థాపక అధ్యక్షులు రవణం స్వామి నాయుడు పిలుపు మేరకు పట్టణం లో మెగా సోల్జర్స్ చిరంజీవి యువత ఆద్వర్యంలో జరుగుతున్న పద్మవిభూషణ్ మెగా స్టార్ చిరంజీవి జన్మదిన వేడుకల్లో భాగంగా గురువారం పట్టణం లో ఉన్న హెూటల్ జి ఎస్ ఆర్ ఇంటర్నేషనల్ లో కేక్ కటింగ్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జనసేన పార్టీ నాయకులు గురాన అయ్యాలు పాల్గొని అభిమానులు సమక్షం లో కేక్ కట్ చేశారు ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ మెగాస్టార్ చిరంజీవి అభిమానులు ప్రతి ఏటా ఇలానే అనేక సేవా కార్యక్రమాలు చేసి చిరంజీవి పట్ల తమ అభిమానాన్ని చాటుకోవాలని తెలిపారు .ఈ కార్యక్రమం లో మెగా సోల్జర్స్,చిరంజీవి యువత ప్రతినిధులు ,గవర శంకరావు,రేవాళ్ళ పైడి నాయుడు ,ఎంటి రాజేష్, పిడుగు సతీష్,మేడేపల్లి పవన్ ,పండ్రాంకి భార్గవ్, నాని ,అభిలాష్,సురేష్ ,అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

వావిలపల్లి వారి వివాహానికి సిఎస్‌బి చైర్మన్ హాజరు

విశాలాంధ్ర-మెరకముడిదాం: మెరకముడిదాం మండలం భీమ వరం గ్రామానికి చెందిన వావిల పల్లి సత్యన్నారాయణ, ప్రమీల వివాహానికి సిఎస్‌బి ఐఏఎస్ అకాడమి చైర్మన్ బాల లత గురువారం నాడు హాజరు అయ్యారు.వివాహానికి హాజరు అయ్యి ఇరువురు దంపతులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో ఎం ఆర్ కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

21 మంది విద్యార్థులకు ఇద్దరు ఉపాధ్యాయులుండాలి

ఎస్టీయు డిమాండ్

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: నిబంధనల ప్రకారం 21 మంది విద్యార్థులు ఉన్న ప్రాథమిక పాఠశాలకు ఇద్దరు ఉపాధ్యాయులు ఉండాలని, జిల్లాలో జరుగుతున్న పని సర్దుబాటులోని అసంబద్ధ అంశాల తొలగింపు విషయంపై గురువారం జిల్లా విద్యాశాఖ అధికారి ప్రేమ్ కుమార్ కు ఎస్‌టియు ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎస్టీయూ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కే జోగారావు చిప్పాడ సూరిబాబు మాట్లాడుతూ పని సర్దుబాటు కౌన్సిలింగ్లో నిబంధనల ప్రకారం ఒకే డీఎస్సీ ఉపాధ్యాయులను మెరిట్ లేదా రోస్టర్ విధానంలో సీనియర్ ,జూనియర్ గానిర్ణయించాలన్నారు. హైస్కూల్లో సబ్జెక్ట్ టీచర్లుగా స్కూల్ అసిస్టెంట్లు మాత్రమే నియమించా లన్నారు. స్కూల్ అసిస్టెంట్ లో జిల్లా మొత్తంగా సర్దుబాటు అయిన తర్వాత మాత్రమే ఎస్జీటీలనువినియోగించు కోవాలన్నారు. డివిజన్ స్థాయిలో కౌన్సిలింగ్ జరిగిన తర్వాత మిగిలిన ఉపాధ్యాయులను పూర్వపు పాఠశాలలకు సర్దుబాటు చేయాలని ప్రాథమిక పాఠశాలలకు రోల్ తో సంబంధం లేకుండా ఐదుగురు ఉపాధ్యాయులను నియమించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు రాంబాబు, బంగారయ్య, గోవిందరావు తదితరులు పాల్గొన్నారు

చీపురుపల్లి సర్కిల్లో దొంగల హల్ చల్

వరుస ఘటనలతో భయాందోళనలో ప్రయాణికులు

విశాలాంధ్ర-చీపురుపల్లి:/గరివిడి: చీపురుపల్లి పోలీస్ సర్కిల్ పరిధి చీపురు పల్లి రాజాం ప్రాంతాల మధ్య దారిదోపిడీ దొంగలు వరుస దొంగతనాలతో హల్చల్ చేస్తున్నారు. ఈ ప్రాంతాల మధ్య చీకటి పడిందంటే ప్రయాణాలు సాగించ దానికి ప్రయాణికులు బెంబేలెత్తిపోతున్నారు. తాజాగా గత రాత్రి జరిగిన సంఘటన ప్రజల్లో మరింత భయం గురిచేస్తుంది. ఈ సంఘటనకు సంబంధించి బాధితుల కథనం మేరకు వివరాలివి.. ఈ నెల 21న రాత్రి గరివిడి పోలీస్‌స్టేషన్ పరిధిలో అప్పన్నవలస గ్రామ జంక్షన్ దగ్గరలో ఆభర ణాల తయారీ కార్మికులైన దిల్బర్ హుస్సేన్, నజీర్‌లు విజయనగరం నుండి రాజాం వెళ్తుండగా ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తులు వారిపై దాడి చేసి తుపాకితో కాల్పులు జరపగా వారి వద్ద ఎటువంటి బంగారం దొరకకపోవడం తో రెండు సెల్‌ఫోన్లు ఎత్తుకెళ్లారు...ఈ క్రమంలో ఒకరికి బుల్లెట్ తగిలి ఎడమ చేతికి గాయం అయింది. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు గరివిడి పోలీసు స్టేషన్ ఎస్ఐ ఎల్ దామోదరరావు తెలిపారు. వీరు రాజాంలో నివాసం ఉంటున్నట్టు తెలిపారు. రాజాం వైపు ద్విచక్ర వాహనంపై వస్తుండగా చీపురుపల్లి సర్కిల్ పరిధిలో గల గరివిడి మండలం కాపుశంభం అప్పనవలస ప్రాంతాల మధ్య ఈ దాడికి తెగబడ్డారు. దాడిలో భాగంగా దుండగులు పథకం ప్రకారం ముందుగా బాధితులు కళ్ళల్లో కారం కొట్టారు, అనంతరం ఇనుప రాడ్లతో దాడి చేయడంతో తుపాకీతో కాల్పులు జరిపి వారి వద్దన నగదు, సెల్‌ఫోన్లు లాక్కున్నారు. దాడి జరుగుతున్న సమయంలో బాధితుడు దిల్బర్ హుస్సేన్ వద్దగల 50 గ్రాములు బంగారాన్ని రోడ్డు పక్కనే ఉన్న పొదల్లోకి విసిరేసి పరుగులు తీయ డంతో బాధితులు ప్రమాదం నుండి తప్పించుకున్నారు. ప్రమాద సంఘ టన తెలుసుకున్న గరివిడి ఎస్సై తన సిబ్బందితోపాటు, రాజం సర్కిల్ ఇన్స్పెక్టర్ అశోక్ కుమార్ సిబ్బందిని అప్రమత్తం చేసినప్పటికీ దుండగులు తప్పించుకున్నారు. గాయాలపాలైన బాధితులను రాజాం ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స అందజేస్తున్నారు. ఈ మేరకు రాజాం పోలీసులు వివరాలు సేకరించారు. గతంలో కూడా ఇదే జంక్షన్ వద్ద ఆటోలో ప్రయా ణిస్తున్న కొంతమంది ప్రయాణికులపై దుండగులు దాడి చేసి డబ్బులు డిమాండ్ చేయడంతో భయాందో ళనకు గురైన బాధితులు దుండగల్ నుంచి తప్పించు కోవడానికి సమీపంలో గల గొల్లలపేట ప్రాంతానికి పరుగులు తీయడంతో అక్కడ స్థానికులు అప్రమత్తమై వారికి రక్షణ కల్పించారు. అప్పటిలో ఈ సంఘటన ఇరు ప్రాంతాల్లో హల్చల్ చేసింది. మళ్లీ తాజాగా దోపిడీ దొంగల హల్చల్ ప్రజలు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆ ప్రాంతంలో ప్రత్యేక గస్తీతోపాటు పోలీసుల నిఘా పెంచాలని పోతున్నారు.

జడ్పీ నిధులతో సీసీ రోడ్డు, సీసీ డ్రైనేజి నిర్మాణానికి శంకుస్థాపన చేసిన జడ్పీటీసీ వలిరెడ్డి శిరీష

విశాలాంధ్ర-చీపురుపల్లి : చీపురుపల్లి పట్టణం లావేరురోడ్డు, గాజులవీధి,(చెరువు గట్టు)వీధిలో జడ్పీటీసీ నిధులు సుమారు 5 లక్షల రూపాయలు తో సీసీ రోడ్ మరియు సీసీ డ్రైనేజి నిర్మాణానికి చీపురుపల్లి జడ్పీటీసీ వలిరెడ్డి శిరీష, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు అనంతం మాజీ జెడ్పిటిసి మీసాల వరహాల నాయుడు తదితరులు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ లావేరురోడ్డు, గాజులవీధి (చెరువుగట్టు) వీధి ప్రాంతంలో రోడ్ డ్రైనేజి బాగా పాడైపోయి గోతులు ఏర్పడ్డాయి అని అలాగే డ్రైనేజి కూడా బాగా పాడుయింది అని వార్డ్ లో మహిళలు పెద్దలు జడ్పీటీసీ వలిరెడ్డి శిరీష, శ్రీనివాసనాయుడు దృష్టికి తీసుకొని వెళ్లగా వెంటనే స్పందించి జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు గారికి తెలియజేసి జడ్పీ లో నిధులు మంజూరు చేయించారు, మండలంలో ఎంపీపీ గారు ఇతర నాయకులు అలాగే సర్పంచ్ లు, ఎంపీటీసీలసహకారంతో మండలం లో ప్రతి పంచాయతీ పరిధిలో సమస్యలు గుర్తించి మౌలిక వసతులు కల్పనకు కృషి చేస్తామని చీపురుపల్లి మండలాన్ని అభివృద్ధి పథం లో ముందు ఉంచుతాం అని తెలిపారు, కార్యక్రమంలో జడ్పీటీసీ వలిరెడ్డి శిరీష, ఎంపీపీ ప్రతినిధి ఇప్పిలి అనంతం,సర్పంచ్ మంగళగిరి సుధారాణి మాజీ జడ్పీటీసీ మీసాలవరహాల నాయుడు, జిల్లా వైస్సార్ పార్టీ కార్యదర్శి వలిరెడ్డి శ్రీనివాసనాయుడు, జిల్లా యువజన ఉపాధ్యక్షుడు బెల్లాన వంశీకృష్ణ, పట్టణ పార్టీ అధ్యక్షులు పతివాడరాజారావు, కనకమహాలక్ష్మి చైర్మన్ ఇప్పిలి గోవింద, ఎంపీటీసీ లు ముళ్ళ పైడిరాజు కోరుకొండ దాలయ్య, గిరిడి రామదాసు, వార్డ్ మెంబెర్స్ గవిడి కల్కి, హైస్కూల్ చైర్మన్ గవిడి సురేష్, సూరు దుర్గారావు, రౌతు పైడిరాజు, అంబటి లోకేష్ ,మల్లెంపూడి శ్రీను, రఘుపాత్రుని శివ, కరణం అది,కంచుపల్లి అశోక్, అప్పికొండ అధిబాబు,పీతల మురళి, ప్రభాత్,గాజుల శ్రీను, రమేష్ ఆనంద్, వెంకీ, పాల్గొన్నారు.

డిఐపిఆర్ఓ నూతన కార్యాలయాన్ని ప్రారంభించిన కలెక్టర్

విశాలాంధ్ర-విజయనగరం, : జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖాధికారివారి నూతన కార్యాలయాన్ని కలెక్టరేట్ ప్రాంగణంలో, జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురువారం ప్రారంభించారు. ఇప్పటివరకు కలెక్టరేట్ మేడపై ఉన్న డిపిఆర్ఓ కార్యాలయం, క్రింది అంతస్థులోని పాత ట్రెజరీ కార్యాలయం వద్దకు మార్పు చేశారు. ఆధునీకరించిన ఈ భవనాలను జిల్లా కలెక్టర్‌తోపాటు జాయింట్ కలెక్టర్ ఎస్.సేతు మాధవన్, డిఆర్ఓ ఎస్‌డి అనిత ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖాధికారి డి.రమేష్ మాట్లాడుతూ, అన్ని వసతులతో అందరికీ అందుబాటులో, సౌకర్యవంతంగా ఉంటుందన్న ఉద్దేశంతో, తమ కార్యాలయాన్ని మేడపైనుంచి క్రిందికి మార్చామని చెప్పారు. ఇందుకు సహకరించిన జిల్లా కలెక్టర్ గారికి, ఇతర అధికారులకు, యంత్రాంగానికి కృతజ్ఞతలు తెలిపారు. చిరునామా మార్పును జిల్లా అధికారులు, పాత్రికేయులు గమనించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలనాధికారి దేవ్ ప్రసాద్, జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారులు, సిబ్బంది, పాత్రికేయులు పాల్గొన్నారు. .

డిగ్రీ అడ్మిషన్స్ కొరకు ప్రచారం

విశాలాంధ్ర-శృంగవరపుకోట: శృంగవరపుకోట డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్ కేశవ రావు ఆధ్వర్యంలో సెకండ్ ఫేస్ అడ్మిషన్ కొరకు అనంతగిరి ప్రభుత్వ జూనియర్ కళాశాల మరియు అనంతగిరి ప్రాంతా లకు వెళ్లి ఫేస్ టు 2 తారీకు నుంచి అడ్మిషన్ రిజిస్ట్రేషన్ ప్రారంభమవుతుందని ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్ కేశ్వర రావు గారు తెలియజేశారు. వీరే కాకుండా ఇంతకుముందు ఇంటర్మీడియట్ పాస్ ఖాళీగా ఉన్నటువంటి విద్యార్థులు కూడా సెకండ్ ఫేస్ అడ్మిషన్ రిజిస్ట్రేషన్ ఉపయోగించుకోవాలని విద్యార్థులను కోరారు. .ఈనెల 22 తారీకు నుండి 24 వ తారీకు వరకు రిజిస్ట్రేషన్ అవకాశం అవకాశం కల్పించబడిందని ఉచితంగా రిజిస్ట్రేషన్ కొరకు కళాశాలకు వచ్చి రిజిస్ట్రేషన్ చేయించుకోవాల్సిందిగా విద్యార్థులు కోరారు.ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తమ కళాశాలలో బి ఎ, బీకాం, బీఎస్సీ కోర్సులు ఉన్నాయని తెలియజేశారు. తమ కళాశాలలో ఎన్సిసి ఎన్.ఎస్.ఎస్ , డిజిటల్ ల్యాబ్స్ సెంటర్, జే కే సి విశాలమైన క్రీడామైదానం, డిజిటల్ లైబ్రరీ విద్యార్థిని విద్యార్థులకు వేరువేరుగా హాస్టల్ సదుపాయాలు ఉన్నాయని ఈ అవకాశాన్ని విద్యార్థులు ఉపయోగించుకోవాలని కోరారు. ఇందులో భాగంగా అనంతగిరి పరిసర ప్రాంతాల ప్రజలతో మమేకమై తమ కళాశాల లో డిగ్రీ మొదటి సంవత్సరం అడ్మిషన్ గురించి వివరించారు. కార్యక్రమంల కామర్స్ డాక్టర్ జి ఈరన్న, కెమిస్ట్రీ భాస్కర్ సార్, వై ఆర్ సి కోఆర్డినేటర్ చల్లా శ్రీనివాసరావు పాల్గొన్నారు.

హంతకులను కఠినంగా శిక్షించాలి



విశాలాంధ్ర-బొబ్బిలి: కలకత్తాలో జూని యర్ డాక్టర్ పై జరిగిన హత్యాచారానికి వ్యతిరేకంగా గురువారం సాయంత్రం ఎన్టీఆర్ బొమ్మ వద్ద కొవ్వొత్తులతో నిరసన తెలిపిన అంగన్వాడీలు. హత్యాచారం చేసిన నింధితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిఐటీయు జిల్లా అధ్యక్షులు పి.శంకరరావు, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎన్.గోపాలం, అంగన్వాడీ యూనియన్ నాయకులు కామేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

జనసైనికుల ఆధ్వర్యంలో మెగాస్టార్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-రాజాం: మెగాస్టార్ చిరంజీవి జన్మదినం సందర్భంగా, రాజాం నియోజ కవర్గ జనసైనికులు ఎల్.వెంకటరమణ ,కె.వి.ప్రవీణ్,శ్రావణ్ ఆధ్వర్యం లో జన్మదిన వేడుకలు నిర్వహించడం జరి గింది. ఈ సందర్భంగా మొగిలివలస శివాలయంలో పూజలు నిర్వహించి, స్థానికంగా మొక్కలు నాటడం జరిగింది.తదనంతరం కొండంపేటలోని వృద్ధాశ్రమ నందు వృద్ధులకు పండ్లు పంపిణీ,అలాగే వృద్ధాశ్రమంనకు అవసరమైన రెండు "సీలింగ్ ఫ్యాన్"లను కూడా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అన్నం నాయుడు,ఎర్రం నాయుడు,వెంకట్, నారాయణరావు, శేఖర్,సీతారం, ఓంకార్ తదితరులు పాల్గొన్నారు.

ఎండల మల్లన్న స్వామి ని దర్శించుకున్న జనసేన రాష్ట్ర ప్రతినిధి

విశాలాంధ్ర-టెక్కలి: మండలంలో రావివలస గ్రామంలో వెలసిన శ్రీ ఎండలు మల్లికార్జున స్వామి నీ గురువారం జనసేన రాష్ట్ర ప్రతినిధి రాయపాటి అరుణ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అలాగే పురోహితులైన యుగంధర్ మల్లికార్జున స్వామి ఆలయ చరిత్రను వివరించారు. గ్రామ పెద్దలు యువకుల చేత జనసేన జిల్లా సంయుక్త కార్యదర్శి అనపాన జనార్దన్ రెడ్డి సన్మానించి, ఆలయం చిత్రపటాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నందిగాం మండల అధ్యక్షుడు తాడేపల్లి చిరంజీవి, పసుపు రెడ్డి సోమేశు, జనసేన నాయకులు పాల్గొన్నారు.

జె.వి.చానల్‌కు ఉపాధి హామీ వర్తించదా..!

నేడు గ్రామసభలో ప్రస్తావిస్తారా..?

విశాలాంధ్ర-జామి: మండలంలో జాగరం-జామి ఆనకట్టనుంచి జామి, భీమసింగి మీదుగా అన్నంరాజుపేటకు సాగునీటిని అందించే జెవి.చానల్‌ను చాలాకాలంగా అటు పాలకులు, ఇటు అధికారులు పట్టించుకోలేదనేది వాస్తవం. ప్రస్తుతం ఈచానల్ కాలువ నుంచి నీరును వదిలిపెట్టినా శివారు ప్రాంతాల పొలాలకు వెళ్ళడం లేదనేది రైతుల ఆరోపణ. ఇక ఈచానల్‌లలో ఉపాధి హామీ పథకం ద్వారా పనులు చేయకపోవడం విశేషంగా చెప్పుకో వచ్చు. జామిలోని నివాస ప్రాంతాలనుంచి వస్తున్న మురికి నీరు ఈకాలువలో కలవడంతో ఈకాలువ నీరు పారని సమయంలో మురికి కూపంగా కంపు కొడుతోంది. సాగునీటి కాలువ దుస్థితిపై ఎవరూ పట్టించుకునే పాపాన పోలేదు. ప్రస్తుతం గ్రామ సభలు నిర్వహిస్తున్న నేపధ్యంలో జామి, భీమసింగి, అన్నంరాజుపేట గ్రామాలలో ఈజెవి చానల్ పూడిక తీతలు, మరమ్మత్తులు, షట్టర్లు మరమ్మత్తులపై నిలదీయాలని రైతులు కోరుతున్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

విశాలాంధ్ర-భోగాపురం : ముక్కాం గ్రామీణ 11 కె వి ఫీడర్ నిర్వహణ పనులు నిమిత్తం నేడు 12 గ్రామాల్లో విద్యుత్ అంతరాయం కలగనుందని ఆపరేషన్స్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి.సురేష్ బాబు తెలిపారు. దీని వలన శుక్రవారం ఉదయం 8 గంటల నుండి మధ్యాన్నం 2 గంటలు వరకు విద్యుత్ సరఫరా లో అంతరాయం కలగనుంది. ముక్కాం, కొండరాజుపాలెం, చోడుపల్లి పేట, రామచంద్ర పేట, సబ్బన్నపేట, నందిగాం, తోటపల్లి, బోయపాలెం, ఎర్ర ముసలయ్య పాలెం, చేపల కంచేరు, దిబ్బల పాలెం మొత్తం 12 గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని తెలిపారు.

ప్రాజెక్టులో నాలుగు గేట్లు ఎత్తివేత

విశాలాంధ్ర-వంగర : మడ్డువలస జలాశయంలో అమాంతంగా నీటి మట్టం పెరిగింది.సువర్ణ ముఖీ నదిలో నీటి సరఫరా బాగా పెరగటంవల్ల,ప్రాజక్టు లో నీటి నిల్వల సామర్థ్యం ఉధృతంగా పెరిగటంతో గురువారం నాడు మడ్డు వలస జలాశయం ప్రధాన రెగ్యులేటర్ నాలుగుగేట్లు ఎత్తివేశారు. ఈ నాలుగు గేట్లు ద్వారా సువర్ణ ముఖీ నదిలోకి జలాశయంనుండి 6520 క్యూసెక్కుల నీటిని నాలుగు గేట్ల ఎత్తివేసి బయటకు విడుదలచేశారు.అంతే కాకుండా కుడి ప్రధాన కాల్వ నుండి 650 క్యూసెక్కు లు,ఎడమ ప్రధాన కాల్వ నుండి 10 క్యూ సెక్కులనీటిని సాగు భూములకు సాగునీరు విడుదల చేస్తున్నారు.మొత్తం ప్రాజెక్టు నుంచి మొత్తం బయటకు, కాల్వలకు 7180 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు.ఇంతనీరు విడుదల చేయగా మడ్డువలసడ్యాంలో 64.65 క్యూ సెక్కుల నీటినిల్వలు ఉంచిన్నట్లు సంబంధిత ఇంజినీరింగ్ అధికారి నితిన్ కుమార్ ఈ విషయాలను వెల్లడించారు.ప్రాజెక్టులో పెరుగు తున్న నీటిని బయటకువిడుదలచేయకుంటే, సువర్ణ ముఖీ నదిలో పెరుగుతున్న నీటి మట్టం వల్ల నీరుమండలంలో ఆ నది ఒడ్డున ఉన్నటువంటి కొప్పర,కొండ చకరాపల్లి గ్రామాలు ముంపునకు గురవ్వటం,ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడక తప్పదు.

భీమసింగి సుగర్స్ రైతు మహాజన సభ నిర్వహించండి

జేసీ సేతుమాధవన్‌కి భీశెట్టి వినతి

విశాలాంధ్ర-జామి: జిల్లాలోని సహకార రంగంలో కీలకమైన భీమసింగి సుగర్ ఫ్యాక్టరీని గత ప్రభుత్వం అనవసరంగా మూత వేసిందని, ప్రస్తుతం ఫ్యాక్టరీ పరిస్థితి ఏమిటో రైతులకు, ప్రజలకు తెలియ చెప్పేందుకు వెంటనే చెరకు రైతుల మహాజన సభను ఏర్పాటు చేయాలని లోక్ సత్తాపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి విజయనగరం జిల్లా జాయింట్ కలెక్టర్, సుగర్ ఫ్యాక్టరీ చైర్మన్ సేతుమాధవన్‌ని జేసీ కార్యాలయంలో కలసి వినతిపత్రం అందచేసారు. గురువారం జేసీతో సమావేశమై ఫ్యాక్టరీ పరిస్థితి పై చర్చించిన అనంతరం భీశెట్టి విలేకరులతో మాట్లాడుతూ భీమసింగి సుగర్ ఫ్యాక్టరీకి రాష్ట్రంలో ఒక ప్రత్యేకత ఉందన్నారు.సక్రమంగా చెరకు గానుగ చేసే ఫ్యాక్టరీని మూసేసి రైతులు చెరకు పండించలేక పోతున్నారనే నెపం రైతులుపై వేసేసారని, రాష్ట్రంలో ఏర్పడ్డ నూతన ప్రభుత్వంపై ముఖ్యమంత్రి చంద్రబాబుపై రైతులు,జిల్లా ప్రజలు ఫ్యాక్టరీ ని తెరిపిస్తారనే అసలు పెట్టుకున్నారని అన్నారు.తెలుగుదేశం పార్టీ నేతలు కూడా ఎన్నికల్లో అదే ప్రకటన చేసారని,ప్రభుత్వం రైతులకు, కార్మికులకు అన్యాయం చెయ్యకుండా వెంటనే తగిన చర్యలు తీసుకో వాలని భీశెట్టి కోరారు. మంత్రి కొండపల్లి శ్రీనివాస్ దృష్టిలో ఫ్యాక్టరీ ప్రస్తుత పరిస్థితిని పెట్టామని,రైతుల ఆందోళనను అర్థం చేసుకుని అధికారులు త్వరగతిన తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.జేసీని కలిసిన వారిలో పట్టణ పార్టీ అధ్యక్షుడు తాత్రాజు రాజారావు కూడా ఉన్నారు.

సీతారాంపురంలో వైద్య శిబిరం

విశాలాంధ్ర-తెర్లాం :మండలంలో కవిరాయిన వలస గ్రామ పంచాయతీ మధుర గ్రామం సీతారాంపురంలో గత 20 రోజుల నుండి జ్వరాలతో మగ్గిపోతున్నారు. ఒక్కొక్క ఇంటికి ఇద్దరూ, ముగ్గురు చొప్పున మంచానా పడి ఉన్నారు. అయితే ఆ గ్రామానికి ఆశా కార్యకర్త లేకపోవడం, చాలా దురదృష్టం. ప్రతి గ్రామానికి ఒక ఆశా కార్యకర్త ఉన్నప్పటికీ ఆ గ్రామానికి ఆశా కార్యకర్త లేకపోవడం, ఆమెటి నుండి సరోజినీ అనే ఆశా కార్యకర్తను నియమించారు అది ఎలా సాధ్యము అయిందో తెలీదని గ్రామస్తులు అంటున్నారు. దానివలనలో జ్వర పీడితులు ప్రైవేటు ఆసుపత్రిలో వైద్యము పొందుతున్నారు. దానివలన అధికవ్యము అవుతుందని, ప్రజలు అంటున్నారు. అయితే ఇది తెలుసుకున్న తెర్లాం పీహెచ్సీ వైద్యాధికారి ఆర్ శ్రీనివాసరావు సిబ్బందిని పంపించి వైద్య శిబిరం ఏర్పాటు చేశారు, జ్వర పీడితులకు రక్తనామూనాలను సేకరించారు. కార్యక్రమంలో సి హెచ్ ఓ భాస్కర రావు, హెల్త్ ఇన్స్పెక్టర్ గంగ నాయుడు, ఏఎన్ఎంలు, ఆశాకార్యకర్తలు గ్రామంలో జ్వర పీడతలకు రక్త నమోనాల సేకరించి, మందులు పంపిణీ చేశారు.

విద్యుత్ షాక్ తో యువకుడు మృతి

విశాలాంధ్ర-బొబ్బిలి: పట్టణం, కంచరవీధికి చెందిన పిల్లేనా దుర్గా ప్రసాద్(17) సంవత్సరాలు యువకుడు ఇంటిలో మురుగుదోడ్డికి ఆనుకొని ఉన్న ఐరన్ రాడ్ని ప్రమాదవశాత్తు పట్టుకోవడం తో విద్యుత్ షాక్ తగిలి కేకలువేయగా, తల్లిదండ్రులు చూసి కర్రతో తప్పించి, మెయిన్ స్విచ్ ఆఫ్ చేసి వైద్యం కోసం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, అప్పటికే యువకుడు మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు . మృతుడు తండ్రి పిల్లేనా గంగరాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పట్టణ సీఐ. కే.సతీష్‌కుమార్ కేసు నమోదు చేసి మృతదేహం ను పోస్టుమార్టం కు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

కమిషనర్ నాయుడు వార్డు పర్యటన

విశాలాంధ్ర- విజయ నగరం టౌన్: నగరంలోని 5,6వ నెంబర్ సచివాలయం ప్రాంతంలో జరిగిన వార్డు పర్యటనలో కమిషనర్ ఎంఎం నా యు డు పాల్గొన్నారు. ద్వారకానగర్, బాబా మెట్ట, శివపంచాయతీ ఆలయం తదితర ప్రాంతాలలో పర్యటించి స్థానికుల నుండి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అయితే ఆయా ప్రాంతాలలో ఏర్పాటు అయిన సిసి రోడ్ల పరిధిలో కాలువల సరిగా లేవని ప్రజలు అధికారులు దృష్టికి తెచ్చారు. అనంతరం అంగన్వాడి కేంద్రాన్ని కమిషనర్ పరిశీలించారు. విద్యార్థులకు అందుతున్న ప్రాథమిక విద్యను గమనించారు. కమిషనర్ అడిగిన ప్రశ్నలకు పిల్లలు సరైన సమాధానాలు చెప్పడంతో అభినందించారు. అంగన్వాడి సిబ్బందిని ప్రశంసించారు.అలాగే సమీపంలో ఉన్న కళ్యాణ భారతి బాలికల పాఠశాలకు వెళ్లి మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును పరిశీలించారు. మధ్యాహ్న భోజనాన్ని స్వీకరించి సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాలతో ప్రతి గురువారం ఒక్క డివిజన్ చొప్పున పర్యటనలు చేపడుతున్నామన్నారు. ప్రజల నుండి స్వీకరించిన సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. స్థానిక కార్పొరేటర్ గాదం మురళి మాట్లాడుతూ తమ డివిజన్ లో అక్కడక్కడ కొన్ని సమస్యలు ఉన్నాయని వాటిని అధికారులు దృష్టికి తెచ్చామని చెప్పారు. నిధులు లభ్యతను బట్టి ప్రాధాన్యత క్రమంలో నిర్మాణ పనులు చేపట్టేందుకు అధికారులు సమ్మతించడం ఆనందమని అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ కమిషనర్ సిహెచ్ తిరుమలరావు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ కొండపల్లి సాంబమూర్తి, ఈ ఈ కే. శ్రీనివాసరావు,టౌన్ ప్లానింగ్ అధికారులు, ప్రజారోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నేడు గోవిందపురం సబ్ స్టేషన్ లో పరిధిలో విద్యుత్‌యిఅ అంతరాయం

విశాలాంధ్ర, పూసపాటి రేగ, మండలంలో గోవిందా పురం సబ్ స్టేషన్ లో గల 33 కెవి లైన్ పై అడ్డంగా ఉన్న చెట్టు కొమ్మలను తొలగించు నిమిత్తం గోవిందపురం సబ్ స్టేషన్ పరిధిలో గోవిందపురం, లంకలపల్లి పాలెం, భరణి కం, నక్కానపేట , గుపాం, తాళ్ల పేట, వెంపడం గ్రామాలకు విద్యుత్ అంతరాయం ఉదయం ఏడు గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు ఉంటుందని స్థానిక ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి.సురేష్ బాబు తెలిపారు.

ఘనంగా జానపద దినోత్సవాలు

విశాలాంధ్ర-ఇచ్ఛాపురం: గురువారం ప్రపంచ జానపద దినోత్సవాన్ని పురస్కరిం చుకుని స్థానిక శ్రీవెంకటేశ్వర డ్యాన్స్ అకాడమీ, టి. బరంపురంకు చెందిన శ్రీ మహతి సాంస్కృతిక కళా సేవాసంస్థ సంయుక్తంగా ప్రత్యేక జానపద కార్యక్రమాలను స్థానిక జగన్నాథస్వామి దేవాలయం ఆవరణలో నిర్వహించారు. మహతి సాంస్కృతిక కళాక్షేత్రం వ్యవస్థాపకులు తిప్పన ధనుంజయ, శ్రీ వెంకటేశ్వర డాన్స్ అకాడమీ నిర్వాహకులు వెంకటేశ్వర పట్నాయిక్‌ల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో హరిపురంకు చెందిన అసిరిపోలమ్మతల్లి కోలాట బృంధం ప్రదర్శనతో పాటు, చిన్నఆరుల కూడిపూడి, భరతనాట్యం, జానపద నృత్యాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ఆల్ ఇండియా కళారంగం వ్యవస్థాపకులు మాదుగుల సుధీర్‌కుమార్, భువనేశ్వర్, శ్రీకాకుళం శాఖల గౌరవ సలహాదారులు వై. మురళీక్రిష్ణ, పి. బాలచందర్, విజయనగరం జిల్లా కన్వీనర్ వంగపండు క్రిష్ణ, శ్రీకాకుళం జిల్లా అధ్యక్షులు జి. వెంకటరమణ, కవిటి శ్రీవాణి గానకళా సమితి అధ్యక్షులు గొనప లక్ష్మణమూర్తి, ఇచ్ఛాపురం కళాభారతి కళాకారుల సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు నర్తు గంగయ్య తదితరులు మాట్లాడుతు భారతీయ సాంప్రదాయ కళలు చాలా గొప్పవని వాటిని పరిరక్షించుకుంటూ కొత్త తరానికి వాటిని పరిచయం చేస్తూ ప్రాచీన కళల ఉనికి కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వాలు ప్రజలపై ఉందని అన్నారు. పాఠశాలల్లో సైతం జానపద కళల బోధన జరగాలని అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా పలువురు గాత్ర, వాయిద్య కళాకారులను ఘనంగా సత్కరించారు.